సుపరిపాలన వైఎస్ జగన్‌కే సాధ్యం

- సంక్షేమం, అభివృద్ధి వైఎస్సార్ సీపీ ధ్యేయం
- అవినీతికి మారుపేరు చంద్రబాబు
- ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని, ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్
- ఏలూరులో జోరుగా ఎన్నికల ప్రచారం



ఏలూరు 22వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో మహిళను ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే నాని, ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్



ఏలూరు సత్రంపాడు అంబేద్కర్ నగర్‌లో ఎన్నికల ప్రచారంలో వృద్ధులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే నాని, చిత్రంలో ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్

ఏలూరు టౌన్: రాజకీయాల్లో అవినీతికి మారుపేరు చంద్రబాబు అయితే... విశ్వసనీయత, మాట తప్పని నైజం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విధానమని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు మీ ఓటుతో సంక్షేమ, సుపరి పానలకు మద్దతుగా నిలవాలని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. ఏలూరు నగరంలో మూడవ రోజు ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. ఏలూరు 22వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ నూక పెయ్యి సుధీర్‌బాబు ఆధ్వర్యంలో భారీగా పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలు, యువత హాజరై ఘన స్వాగతం పలికారు. సత్రంపాడు అంబేడ్కర్ నగర్ నుంచి ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే ఆళ్ల నాని ఇంటిం టికీ వెళుతూ ఓట్లు అభ్యర్థించారు. ప్రతి గడప లోనూ సంక్షేమ పథకాలు అందుకున్న మహిళలు హారతులు పడుతూ, పూలవర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.

హోరెత్తిన సీఎం జగన్ నినాదం

ఏలూరు నగరంలో మూడవ రోజు ఎన్నికల ప్రచారం అత్యంత ఉత్సాహ వాతావరణంలో సాగింది. ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని, ఏలూరు ఎం పీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, చిన్నారులు, యువత, ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తు సింబల్, వైఎస్సార్ సీపీ జెండాలతో యువత జై జగన్ నినాదాలు చేస్తూ హోరెత్తించారు. రాబోయే కాలంలో మరింత సంక్షేమాన్ని అందించేందుకు కృషి చేస్తామంటూ హామీ ఇచ్చారు.

ప్రజలను దోచుకున్న జన్మభూమి కమిటీలు

రాష్ట్రంలో చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను దారుణంగా దోచుకు న్నారని, సుమారు రూ.1.64 లక్షల కోట్లు అప్పులు చేసి ఒక్క రూపాయి కూడా చంద్రబాబు ప్రజలకు ఇచ్చాడా అని ఏలూరు ఎమ్మెల్యే ఆళ్లనాని ప్రశ్నించారు. మరోసారి చంద్రబాబుకు అధికారం ఇస్తే పేదలను బతకనిస్తాడా, దోచుకోవటానికే తప్ప ప్రజలకు మేలు చేయటం ఆయనకు తెలియదన్నారు. ఆఖరికి నీచ రాజకీ



ఏలూరు సత్రంపాడు అంబేద్కర్ నగర్ ప్రాంతంలో యువతిని ఆప్యాయంగా పలుకరిస్తున్న ఎమ్మెల్యే నాని, చిత్రంలో ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్

యాలకు పాల్పడుతూ వృద్ధులకు, వికలాంగులకు పంపిణీ చేసే పెన్షన్లను సైతం అడ్డుకునేందుకు ప్రయత్నించారని విమర్శించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదవర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, అనేక సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందించటమే కాకుండా ప్రభుత్వ పాలన ఇంటి ముంగిటమే చేర్చిన గొప్ప దార్శనికుడిగా దేశంలోనే పేరు తెచ్చుకున్న నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ఏలూరు ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్ అన్నారు. మరోసారి రాష్ట్రంలో 25 ఎంపీ స్థానా లకు కైవసం చేసుకోవటం ఖాయమని చెప్పారు.

ఎన్నికల ప్రచారంలో ఏలూరు అర్బన్ డెవల ప్‌మెంట్ అథారిటీ చైర్మన్, నగర అధ్యక్షులు బొద్దాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, కోఆప్షన్ సభ్యుడు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎంఆర్ పెదబాబు, కోఆప్షన్ సభ్యుడు మున్నుల జాన్‌గురునాథ్, క్లస్టర్-3 పార్టీ అధ్యక్షుడు మంచెం మైబాబు, ఎస్సీ సెల్‌నగర అధ్యక్షుడు పొలిమేర దాసు, కార్పొరేటర్లు జిజ్జువరపు విజయనిర్మల, పిల్లంగోళ్ళ శ్రీదేవి, పండూరి భవానీ, కలవకొల్లు సాంబ, ఇమ్మానియేల్ జయకర్, తంగెళ్ళ రాము, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కిలాడి దుర్గారావు, కోయా సత్తిబాబు, పార్టీ యువజన నగర అధ్యక్షులు నిడికొండ నరేంద్ర, మట్టా రాజు, మేతర సురేష్, దళిత నాయకులు పొలిమేర హరికృష్ణ, పార్టీ ఎస్సీ సెల్ నాయకులు జిజ్జువరపు రమేష్, ఇనపనూరి జగదీష్, లీగల్ సెల్ ప్రత్తిపాటి తంబి, బీసీ సెల్ నగర అధ్యక్షుడు లక్కోజు రాజగోపాలచారి, పార్టీ నాయకులు బండ్లమూడి సునీల్, యల్లాపు మోజెస్, పిట్టా ధనుంజయ్, స్థానిక నాయకులు మండపాటి కిషోర్, టీఎస్ ప్రసాద్, పీ.కుటుంబరావు, జాన్‌యేసు, తూతిక రంగారావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఉపాధి పనులను పరిశీలించిన కమిషనర్



పైడిచింతపాడులో కూలీలతో మాట్లాడుతున్న కమిషనర్ సునీల్

ఏలూరు రూరల్: శనివారం ఏలూరు రూరల్ మండలం కొల్లేరు గ్రామాల్లో రాష్ట్ర రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ సునీల్ పర్యటించారు. మధ్యాహ్నం 11 గంటలకు పైడిచింతపాడు గ్రామంలో ఉపాధి కూలీలు చేస్తున్న పనులు పరిశీలించి అనంతరం వారితో ఆయన మాట్లాడారు. నెలకు ఎన్నిరోజులు పని దినాలు చేస్తున్నారని ప్రశ్నించారు. వేతనాలు సకాలంలో అందుతున్నాయా అని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన పలువురు కూలీలు వేతనాలు పెంచాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూలీలకు తాగునీరు, నీడ కోసం టెంట్లు, ప్రాథమిక చికిత్స తదితర కనీస వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. డ్వామా ప్రాజెక్టు డైరక్టర్ ఏ రాము, ఏపీడీ సుధాకర్‌తో పాటు ఏపీఓ కిషోర్, ఇంజినీర్స్, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

62 మందికి ఉచిత వైద్య పరీక్షలు



కామినేని ఆస్పత్రి వైద్యుడు కొడాలి రామ్ ప్రసీన్‌ను సత్కరించిన దృశ్యం

ఏలూరు (టూటౌన్) : మానవత సభ్యులు 62 మంది ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడంపై మానవత ఏలూరు అధ్యక్షుడు మేతర అజయ్ బాబు హర్షం వ్యక్తం చేశారు. కామినేని ఆస్పత్రి ఏలూరు బ్రాంచి ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.2వేలు విలువైన సుగర్, కొలెస్ట్రాల్, కిడ్నీ, లివర్, గుండె పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేస్తూ డాక్టర్ కొడాలి రామ్ ప్రసీన్‌ను మానవత ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కరించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నగరంలోని అశోక్ నగర్ 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో వార్షిక మరమ్మతు పనులు నిర్వహించనున్న కారణంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఈపీడీసీఎల్ ఏలూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జేపీబీ నటరాజన్ తెలిపారు. రామచంద్రరావు పేట, పత్తేబాద నాలుగు గుడుల సెంటర్, పానుగంటి వారి వీధి, అతిథి హోటల్ రోడ్డు, శంకర మఠం ప్రాంతం, విజయవిహార్ సెంటర్, అమీనా పేట, అశోక్ నగర్, పత్తేబాద, మోతేవారి తోట, దాసరి ఎర్రయ్య వీధి, నరసింహరావు పేట, పవర్ పేట, పోలీస్ క్వార్టర్స్, రంగూన్ మేడ ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

సంక్షేమ పథకాలతో పేదలకు ఆపన్నహస్తం



జాలిపూడి సమావేశంలో మాట్లాడుతున్న తేరా ఆనంద్

ఏలూరు రూరల్: సంక్షేమ పథకాలతో పేదలకు ఆపన్నహస్తం అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే మా మద్దతు అంటూ గ్రామీణ వాసులు నినదిస్తున్నారు. శనివారం ఏలూరు రూరల్ మండలం జాలిపూడిలో వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో చిన్నా, పెద్ద, కులం, మతం, వర్గం భేదాలు లేకుండా నాయకులందరూ హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ మండలధ్యక్షుడు తేరా ఆనంద్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హయాంలో గ్రామంలో అర్హత కల్గిన అందరికీ సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. మే 13న నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు మరోసారి వైఎస్సార్ సీపీకే పట్టం కట్టాలని కోరారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి కృషితో ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి గ్రామంలో ఓవర్‌హెడ్ ట్యాంకులు, తాగునీటి పైప్‌లైన్, సీసీ రోడ్లు, డ్రెయినేజీలను అభివృద్ధి చేసిందన్నారు. రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ డైరక్టర్ పల్లెం ప్రసాద్ మాట్లాడుతూ కొల్లేరు పరిసర భూముల్లో చేపల సాగు ద్వారా ఎస్సీలు ఆర్థికంగా బలపడేందుకు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ఎంతో కృషి చేశారన్నారు. టీడీపీకి ఓటు వేస్తే జన్మభూమి కమిటీ సభ్యులు పేదలను పీడిస్తారని హెచ్చరించారు. పలువురు మహిళలు వివరించిన గ్రామ సమస్యలను పరిష్కరిస్తామని ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు హామీ ఇచ్చారు. రాష్ట్ర వడ్డి కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవ్‌కుమార్, డైరక్టర్ మండల కొండలరావు, జాలిపూడి సొసైటీ చైర్మన్ బొల్లిముంత రాము, సర్పంచ్ వీధి నవ్య, ఎంపీటీసీ కాకర్ల తంబి, పార్టీ గ్రామ అధ్యక్షుడు వాసు, కోడిచుక్కల శేషు, మాదేపల్లి సర్పంచ్ కొరపాటి శ్రీరామ్‌ప్రభుదేవ్, బలే బలరామయ్య, గుర్రం శివ పాల్గొన్నారు.

వడదెబ్బపై విద్యార్థులను అప్రమత్తం చేయాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): వేసవి కాలంలో నమోదయ్యే గరిష్ఠ స్థాయి ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉన్నందున దీనిపై విద్యార్థులను అప్రమత్తం చేయడంతోపాటు అవగాహన కల్పించాలని జిల్లా విదాశాఖాధికారి ఎస్. అబ్రహం ఉపాధ్యాయులకు సూచించారు. స్థానిక గ్జేవియర్ నగర్‌లోని సెయింట్ గ్జేవియర్ హైస్కూల్లో జరుగుతున్న 10వ తరగతి జవాబుపత్రాల మూల్యాంకన కార్యక్రమం సందర్భంగా ఉపాధ్యాయ సంఘం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయేతర సిబ్బందికి శనివారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన డీఈఓ అబ్రహం మాట్లాడుతూ వేసవి కాలంలో చిన్నారులు ఎండల్లో తిరగకుండా ఇంటిపట్టున ఉండేలా వారికి అవగాహన కలిగించాలన్నారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఉపాధ్యాయులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల



మూల్యాంకన కేంద్రంలో మజ్జిగ పంపిణీ చేస్తున్న డీఈఓ, ఏపీటీఎఫ్ నాయకులు

అసిస్టెంట్ కమీషనర్ ఎల్. శ్రీకాంత్, డిప్యూటీ క్యాంప్ అధికారి బీ. బుధ వ్యాస్, ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బీఏ సాల్మన్ రాజు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టీ. రామారావు, బీ. రెడ్డిదొర, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. దొరబాబు, చింతలపూడి, నిడమర్రు, ఏలూరు నగర బాధ్యులు పాల్గొన్నారు.

ఉపాధి వేతనాలు విడుదల చేయాలని వినతి

ఏలూరు (టూటౌన్): పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ వేతన బకాయిలు రూ.4.50 కోట్లు విడుదల చేయాలని, ఏలూరునగరంలో విలీనం చేసిన ఏడు గ్రామ పంచాయతీల పేదలకు ఉపాధి పనులు కల్పించాలని కోరుతూ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం బృందం శనివారం డ్వామా పీడీ ఏ.రాముకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు నెలల నుంచి ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు వేతనాలు బకాయిలు ఉన్నాయన్నారు. నిబంధనల ప్రకారం ప్రతి 15 రోజులకొకసారి ఉపాధి వేతనాలు అందించాల్సి ఉండగా నాలుగు నెలలుగా వేతనాలు విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. ఒక పక్క పనులు లేక, గతంలో చేసిన పనులకు వేతనాలు అందక ఉపాధి కూలీలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి కొత్త ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించే పనులు వెంటనే అన్ని మండలాల్లో ప్రారంభించాలని కోరారు. ప్రస్తుత వేసవిలో కూలీలకు చెరువులు, కాలువలు పూడిక, మట్టి తవ్వకాలు వంటి పనులు కల్పించాలన్నారు. ఏలూరు నగరంలో విలీనం చేసిన ఏడు గ్రామాల పేదలకు ఉపాధి పనులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, ఆగ్నేశమ్మ, వై.ఆనందరావు, సుదామ్మ పాల్గొన్నారు.



ఉపాధి హామీ వేతన బకాయిలు విడుదల కోరుతూ డ్వామా పీడీకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

బహిరంగ పత్రికా ప్రకటన నోటీసు

[illegible]

ఏలూరు
ది.06.04.2024

ఇట్లు, టి.వి.విశ్వనాథం, అడ్వకేటు, ఏలూరు

సమ్మేటివ్ -2 పరీక్షలు ప్రారంభం

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : జిల్లాలో సమ్మేటివ్ -2 పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. అబ్రహం తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాల్లోని పాఠశాలల్లో 1 నుంచి 9వ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో నూరు శాతం హాజరు నమోదయ్యేలా చర్యలు తీసుకున్నామని, ఇప్పటికే అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు దీనిపై ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ పరీక్షలు ఈ నెల 19వ తేదీ వరకూ కొనసాగుతాయని తెలిపారు. శనివారం ఆయన వట్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ పాఠశాలల్లో పరీక్షలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.



వట్లూరులో ఎస్ఏ-2 పరీక్షలను పర్యవేక్షిస్తున్న డీఈఓ అబ్రహం

పరిశుభ్రతతో ఆరోగ్యవంతమైన జీవితం

ఏలూరు (టూటౌన్): పరిశుభ్రతను పాటిస్తేనే ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చునని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ అన్నారు.ఈ నెల ఏడవ తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక విద్యానగర్‌లోని శిశు గృహాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందుతున్న వైద్య సదుపాయాలపై, పరిశుభ్రతపైన అక్కడి సిబ్బంది, అధికారులను అడిగి తెలుసుకున్నారు. మంచి ఆరోగ్యం కోసం స్వచ్ఛమైన గాలి, నీరు, పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ,శిశు సంక్షేమశాఖ పీడీ కేఏవీయల్ పద్మావతి, డీసీపీఓ సూర్యచక్రవేణి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యానగర్‌లో శిశుగృహాన్ని సందర్శించిన డీఎల్ఎస్ఏ కార్యదర్శి రత్నప్రసాద్

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	28	అరటి కాయ (1)	07-10
వంకాయలు (గులాబీ)	20	చిక్కుడు కాయలు	80
వంకాయలు (కాంతులు)	30	చామదుంపలు	60
వంకాయలు (తెలుపు)	34	ములక్కాడలు	05,07
బెండకాయలు	20	కంద	76
పచ్చిమిర్చి	34	బీట్‌రూట్	40
కాకర కాయలు	34	కీరా దోస	34
బీరకాయలు	30	ఫ్రెంచ్‌బీన్స్	80
బీరకాయలు (పందిరి)	40	అల్లం	170
క్యాబేజీ	30	కొత్తిమీర (కట్ట)	20
క్యారెట్	32-46	పాలకూర	10
దొండకాయలు	18	చుక్కకూర	10
బంగాళదుంపలు	30	తోటకూర	10
ఉల్లిపాయలు	26	గోంగూర	08
గోరుచిక్కుడు	30	పుదీనా	05
దోసకాయలు	18	బఠాణి	--
ఆనబకాయ (1)	15-20	క్యాప్సికమ్	70
పొట్లకాయ(1)	15-20	చిలకడదుంప	32

ఎంటీయూ 1293 వరి వంగడంతో అధిక దిగుబడి



పూళ్లలో వరి క్షేత్రాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

భీమడోలు: చౌడు భూముల్లో రైతులు ఎంటీయూ 1293 వరి వంగడాలను సాగు చేసి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చునని ఆచార్య ఎన్‌జీ రంగా విశ్వవిద్యాలయం, మార్టేరు వ్యవసాయ పరిశోధనా స్థానం అధిపతి, పరిశోధనా సహాయ సంచాలకులు డాక్టర్ డి.శ్రీనివాసులు అన్నారు. పూళ్ల గ్రామానికి చెందిన రైతు వి.రాజేంద్ర ప్రసాద్ దాళ్వాలో సాగు చేసిన ఎంటీయూ 1310, 1293, 1273 వరి క్షేత్రాలను శనివారం వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం సందర్శించింది. ఏలూరు ఏరువాక సమన్వయ కర్త, సీనియర్ శాస్త్రవేత్త కె.ఫణికుమార్‌తో కలిసి సహాయ సంచాలకులు పంట పొలాలను పరిశీలించారు. రైతు సాగు చేస్తున్న వరి వంగడాలు, వాటి దిగుబడులు, యాజమాన్య పద్ధతులు, పంట కాలం తదితర అంశాలపై రైతును అడిగి తెలుసుకున్నారు. సార్వాలో 1310 వరి రకాన్ని సాగు చేయగా 125 రోజుల్లో పంట చేతికందుతుందన్నారు. చేను పడిపోదని, గింజ రాలదన్నారు. పురుగులు, తెగుళ్లను తట్టుకుని ఎకరాకు 60 బస్తాల దిగుబడి వస్తుందని తెలిపారు. అలాగే 1293 వరి రకాన్ని కూడా సాగు చేసామని, ఇది చౌడును తట్టుకుని 115 నుంచి 118 రోజులకు పంట చేతికి అందుతుందని, 62 ఎకరాల దిగుబడి వస్తుందని, గింజ మధ్యస్థంగా సన్నగా ఉంటుందని వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు చౌడు పొలాల్లో ఎంటీయూ 1293 సాగు చేస్తే అధిక దిగుబడులు సాధిస్తారని సహాయ సంచాలకులు పేర్కొన్నారు. ఆర్‌బీకే సిబ్బంది, రైతులకు పురుగు మందులు, తెగుళ్లపై అవగాహన కల్పించారు. విచక్షణారహితంగా పురుగుమందులు, ఎరువులు వాడవద్దని, రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఆర్‌బీకే సిబ్బందిపై ఉందన్నారు. శాస్త్రవేత్త ఎన్. నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	22
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.30	32
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	40
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	35

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	10
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	23
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	18
ఏలూరు -జేడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	18
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	28
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	09
ఏలూరు -తిరుపతి	16.00	4830	34